GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in


# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్ : శుక్రవారం- డిసెంబర్ 15-2023 పేజీలు : 3

## రాష్ట్ర అభివృద్ధికి కృషి

**మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు**



**టీ మీడియా, డిసెంబర్ 14,మల్హార్ రావు:** రాష్ట్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివిధాలా కృషి చేస్తోందని రాష్ట్ర పరిశ్రమల, ఐటీ, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు అన్నారు. అసెంబ్లీలో ఐటి, పరిశ్రమలు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో భాగంగా మొదటి అసెంబ్లీ సమావేశాలు గురువారం జరిగాయి. ఈ సమావేశంలో దుద్దిళ్ల మాట్లాడారు అంచెలంచెలుగా ఎదిగి స్పీకర్‌గా ఎన్నికైన గడ్డం ప్రసాద్ కుమార్‌కు అభినందనలు తెలిపారు. శాసనసభలో మంచి సంప్రదాయాన్ని ఏర్పాటు చేస్తారని స్పీకర్ పై పూర్తి నమ్మకం ఉందన్నారు. స్పీకర్‌కు మద్దతు తెలిపినందుకు విపక్ష పార్టీలకు ధన్యవాదాలు తెలిపారు. స్పీకర్ నిర్ణయాలకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. తన తండ్రి శ్రీపాద రావు కూడా ఇదే శాసనసభలో పని చేసి ఆ చైర్‌కు ఔన్నత్యాన్ని తీసుకొచ్చారని ఈ సందర్భంగా దుద్దిళ్ల గుర్తుచేశారు



# 14 మంది ప్రతిపక్ష ఎంపీలు సస్పెండ్

**టి మీడియా,డిసెంబర్ 14,ఢిల్లీ:** 14 మంది ప్రతిపక్ష ఎంపీలపై లోక్‌సభలో వేటు పడింది. వీరిని శీతాకాల సమావేశాలు పూర్తయ్యే వరకు సభ నుంచి సస్పెండ్ చేశారు. తొలుత ఐదుగుర్ని సస్పెండ్ చేయగా.. ఆ తర్వాత మరో 9 మందిపై వేటు పడింది. మొదట సస్పెన్షన్‌కు గురైన వారిలో ప్రతాపన్, హిబీ ఈడన్, జోతి మణి, రమ్యా హరిదాస్, డీన్ కురియాకోస్ ఉన్నారు. సభాపతి ఆదేశాలను పూర్తిగా ఉల్లంఘించారనే కారణంగానే వీరిపై చర్యలు తీసుకొన్నట్లు తెలుస్తోంది. "టీఎన్ ప్రతాపన్, హిబీ ఈడన్, జోతిమణి, రమ్యా హరిదాస్, డీన్ కురియకోస్‌లు సభాపతి ఆదేశాలను ఉల్లంఘిస్తూ ప్రవర్తించిన తీరును తీవ్రంగా పరిగణిస్తూ ఈ తీర్మానం ప్రవేశపెడుతున్నాం" అని తొలుత పార్లమెంటరీ వ్యవహారాల శాఖా మంత్రి ప్రహ్లాద్ జోషీ సభలో పేర్కొన్నారు. ఈ తీర్మానం ఆమోదం పొందిన అనంతరం స్పీకర్ సభను మధ్యాహ్నం 3 గంటల వరకు వాయిదా వేశారు. "లోక్‌సభలో భద్రతపై స్పీకర్ అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి సూచనలు అడిగారు. ఈ సందర్భంగా వచ్చిన కొన్ని మెరుగైన సలహాలను ఇప్పటికే ఆచరిస్తున్నారు. ఈ అంశంపై రాజకీయలు చేయవద్దు" అని ప్రహ్లాద్ జోషీ ప్రతిపక్షాలకు హితవు పలికారు. నిన్న లోక్‌సభలో అలజడికి బాధ్యత వహిస్తూ కేంద్ర హోం మంత్రి అమిత్‌షా రాజీనామా చేయాలని ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. ఇక, సాయంత్రం 3 గంటలకు సభ ప్రారంభం కాగానే పార్లమెంట్‌లో విపక్ష సభ్యులు ఆందోళనకు దిగారు. దీంతో బెన్నీ బెహనన్, వీకే శ్రీకందన్, మహమ్మద్ జావెద్, పీఆర్ నటరాజన్, కనిమొళి, కె.సుబ్రహ్మణ్యం, ఎస్ఆర్ పార్థిబన్, ఎస్ వెంకటేశన్, మాణికం ఠాగూర్‌ను సస్పెండ్ చేస్తూ సభలో ప్రహ్లాద్ జోషీ మరోసారి తీర్మానం ప్రవేశపెట్టారు. దీనికి సభ ఆమోదం తెలిపింది. అనంతరం రేపు ఉదయానికి లోక్‌సభ వాయిదా పడింది.

### రాష్ట్ర ఆర్థిక వ్యవహారాల్లో

# కేంద్రం జోక్యాన్ని అడ్డుకోండి

**- కేరళ ప్రభుత్వం**




**టీ మీడియా, డిసెంబర్ 14, న్యూఢిల్లీ :** రాష్ట్ర ఆర్థిక వ్యవహారాల్లో కేంద్ర ప్రభుత్వం జోక్యాన్ని సవాలు చేస్తూ కేరళ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ మేరకు గురువారం కేరళ ప్రభుత్వం పిటిషన్ దాఖలు చేసింది. రాష్ట్ర ఆర్థిక వ్యవహారాల్లో కేంద్రం జోక్యం చేసుకుంటోందని, రుణం తీసుకునే అధికారాన్ని పరిమితం చేస్తోందని విమర్శించింది. కేంద్రం చర్యలు సమాఖ్య నిర్మాణాన్ని దెబ్బతీసే అవకాశం ఉందని వాదించింది. ఎగ్జిక్యూటివ్ చర్యలతో కేంద్ర ప్రభుత్వం "తన బడ్జెట్ ప్రక్రియపై నియంత్రణను తీసుకుంది. రాష్ట్రానికి రుణాలు తీసుకునే స్వంత ఆర్థిక వ్యవస్థలను నియంత్రించే అధికారంలో కేంద్రం జోక్యం చేసుకుంది" అని కేరళ ప్రభుత్వం పేర్కొంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 131 ప్రకారం కేరళ తన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో దావా వేసింది. కేంద్ర ప్రభుత్వం రుణ పరిమితిని విధించడం వల్ల సంవత్సరాలుగా చెల్లించని బకాయిలు పేరుకుపోతున్నాయని, తీవ్రమైన ఆర్థిక సంక్షోభానికి దారితీయవచ్చని పేర్కొంది. కేంద్ర ప్రభుత్వ చర్యలతో 2016-2023 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం రూ.1,07,513.09 కోట్ల సంచిత వ్యయ నష్టం, వనరుల లోటును చవిచూసిందని కోర్టు తెలిపింది. ఈ కారణంగానే రాష్ట్రం తన

మిగతా 3 లో

### సమాజంలోని రుగ్మతలను

# శాసనసభ ద్వారా పరిష్కరిద్దాం




**- సీఎం రేవంత్**

**టీ మీడియా, డిసెంబర్ 14, హైదరాబాద్:** రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను సభ ద్వారా నెరవేరుద్దామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సమాజంలోని రుగ్మతలను శాసనసభ ద్వారా పరిష్కరిద్దామని చెప్పారు. స్పీకర్ ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన పార్టీలకు ధన్యవాదాలు తెలిపారు. ఏకగ్రీవ ఎన్నికకు అన్ని పార్టీలు మద్దతు తెలిపాయన్నారు. అసెంబ్లీ స్పీకర్‌గా వికారబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ ఎన్నికయ్యారు. ఆయనతో ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ ప్రమాణం చేశారు. అనంతరం సీఎంతో సహా ఇతర సభ్యులు అభినందించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. సభ తొలిరేజే మంచి సంప్రదాయానికి నాంది పిలికిందన్నారు. భవిష్యత్‌లోనూ ఇదే సంప్రదాయం కొనసాగాలన్నారు. ఆరోగ్యవంతమైన ప్రాంతంగా వికారబాద్‌కు పేరుందని చెప్పారు. వికారాబాద్ నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న ప్రసాద్ కుమార్‌కు అభినందనలు. ఆయన అతిసామాన్య కుటుంబం నుంచి వచ్చారని తెలిపారు. సభలో సభ్యులందరి హక్కులు కాపాడుతారని నమ్మకం ఉందని చెప్పారు. స్పీకర్‌గా ఎన్నికైన గడ్డం ప్రసాద్‌కు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభినందనలు తెలిపారు. మంత్రిగా ఉన్నప్పుడు గడ్డం ప్రసాద్ చేనేత సమస్యలను పరిస్కరించారని చెప్పారు. ఆయనతో కలిసి పనిచేసినందుకు గర్వంగా ఉందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం దిశగా గడ్డం ప్రసాద్ సలహాలు ఇవ్వాలని చెప్పారు. స్పీకర్ ఎన్నికకు సహకరించిన విపక్షాలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజాసమస్యల పరిష్కారం దిశగా సభను నడుపుతారని ఆశిస్తున్నాని అన్నారు.

### అసెంబ్లీ స్పీకర్‌గా

# తొలి దళిత నేత

**-అభినందనలు తెలిపిన శాసన సభ్యులు**



**టీ మీడియా, డిసెంబర్ 14, హైదరాబాద్:** తెలంగాణలో మరోసారి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత రెండో సారి అసెంబ్లీ సమావేశాలను నిర్వహించారు. గతంలో రేవంత్ రెడ్డితో సహా మిగిలిన మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. అయితే ఈ రోజు శాసనసభ సభాపతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్న నేపథ్యంలో మరోసారి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించారు. ముందుగా ప్రోటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఓవైసీ గడ్డం ప్రసాద్?ను అసెంబ్లీ స్పీకర్?గా అధికారికంగా ప్రకటించారు. ఆ తరువాత స్పీకర్?గా ఎన్నికైన గడ్డం ప్రసాద్?కు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభినందనలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గడ్డం ప్రసాద్?ను స్పీకర్ గా ఎంపిక చేయడంపై అన్ని పార్టీలు సహకరించాయన్నారు. అసెంబ్లీ స్పీకర్?గా తొలి సారి దళిత నేతను ఎంపిక చేయడం చాల సంతోషంగా ఉందన్నారు. సభాపతిని పోడియం వరకూ తీసుకెళ్లి స్పీకర్ చైర్?లో కూర్చోబెట్టి పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఆ తరువాత క్యాబినెట్ మంత్రులు ఒక్కొక్కరుగా పోడియం వద్దకు వెళ్లి స్పీకర్?కు శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, దానం నాగేందర్, పల్లా రాజేశ్వర్ రెడ్డి తదితరులు కరచాలనం చేస్తూ అభినందనలు అందజేశారు.గడ్డం ప్రసాద్ రాజకీయ ప్రస్థానాన్ని ఒక్క సారి పరిశీలించినట్లయితే ఎంపీటీసీగా తొలి అడుగు వేసి.. నేడు శాసనసభాపతిగా ఎన్నికయ్యారు. ఈయన 21 ఏళ్ల ప్రాయంలోనే రాజకీయాల్లోకి వచ్చారు. ఈయన 1964లో మర్పల్లిలో జన్మించారు. 1984లో ఇంటర్మీడియట్ పూర్తి చేసి 2008 ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచారు. వికారాబాద్?లో అఖండ విజయాన్ని సాధించారు.

మిగతా 3 లో

# డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన భట్టి విక్రమార్క

**-మహిళ ఉచిత ప్రయాణం**

**నిధులు విడుదల కు తొలి సంతకం**



**టీ మీడియా, డిసెంబర్ 14, హైదరాబాద్ :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చింది. అందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు సీఎం రేవంత్ రెడ్డి. తాజాగా మహాలక్ష్మి పథకం ఉచిత బస్సు పథకానికి సంబంధించిన నిధుల విడుదలపై డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మొదటి సంతకం చేశారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పై రెండవ సంతకం చేశారు. రాష్ట్ర సచివాలయంలో ఆర్థిక, ప్రణాళిక, విద్యుత్ మంత్రిత్వ శాఖల బాధ్యతలు స్వీకరించారు డిప్యూటీ సీఎం భట్టి వేద పండితుల మంత్రాల మధ్యలో తన ఛాంబర్లోకి ప్రవేశించారు. ఆ తరువాత తన కుర్చీలో కూర్చొని కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా మహాలక్ష్మి పథకం సంబంధించిన ఫైళ్లను అందజేశారు కార్యదర్శులు. మహిళలకు కల్పిస్తున్న ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం సబ్సిడీని 374 కోట్ల రూపాయలు ఆర్టీసీకి విడుదల చేస్తూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తొలి సంతకం చేశారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ సాయాన్ని 10 లక్షలకు పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా 298 కోట్ల రూపాయలను వైద్య ఆరోగ్య శాఖకు విడుదల చేస్తూ రెండవ సంతకం చేశారు. విద్యుత్ సబ్సిడీ 996 కోట్ల విడుదల ఫైలు పై మూడో సంతకం చేశారు. సమ్మక్క సారక్క జాతర ఏర్పాట్ల కొరకు 75 కోట్ల వివిధ శాఖల మంజూరుకు సిఫారసు చేసిన ఫైలుపై నాలుగో సంతకం చేశారు. ఇలా చెప్పిన ఆరు గ్యారెంటీలలో ఒక్కొదానికి నిధులను విడుదల చేస్తూ పథకాలకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా సాఫీగా కొనసాగించేందుకు తగు కార్యాచరణను రూపొందిస్తున్నారు.

# సోషల్ మీడియా వింగ్‌ను విస్తృత స్థాయిలో ఉపయోగించుకోవాలి

**మంత్రి పొంగులేటి**



**టీ మీడియా, డిసెంబర్ 14, హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంలో సమాచార శాఖ కీలక పాత్ర వహించాలని రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో సమాచార శాఖ పనితీరును సంబంధిత అధికారులతో సమీక్షించారు. ప్రభుత్వ పథకాల పట్ల ప్రజలను చైతన్య వంతులను చేయడంలో సాంప్రదాయ ప్రచార మాధ్యమాలతోపాటు సోషల్ మీడియా వింగ్ ను విస్తృత స్థాయిలో ఉపయోగించుకోవాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ మాస పత్రికను మరింత ప్రామాణికమైన పత్రికగా తీర్చిదిద్దడంతోపాటు ఈ పత్రికను రాష్ట్రంలోని అన్ని గ్రామాలు, ప్రజా ప్రతినిధులకు, సామాన్య ప్రజానీకానికి అందుబాటులో తేవాలన్నారు. ఈ సందర్భంగా సమాచార శాఖలో వివిధ విభాగాల పనితీరును మంత్రి సమీక్షించారు. ప్రింట్ మీడియా, అవుట్ డోర్ విభాగం చేపట్టిన కార్యక్రమాలపై ఆయన సమీక్షించారు. జర్నలిస్టుల సంక్షేమం, క్షేత్ర స్థాయిలో ప్రచార నిర్వహణపై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. సమాచార శాఖ పనితీరును మెరుగు పర్చాలని అధికారులను ఆదేశించారు. సమాచార శాఖ తోపాటు మీడియా అకాడమీ చేపట్టిన కార్యక్రమాలపై సమాచార కమీషనర్ అశోక్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రికి వివరించారు. ఈ సమీక్షా సమావేశంలో సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ రాజమౌళి, అడిషనల్ డైరెక్టర్ నాగయ్య, జాయింట్ డైరెక్టర్లు జగన్, శ్రీనివాస్, వెంకటరమణ, డిప్యూటీ డైరెక్టర్లు మధు సూధన్, హాష్మి, రాజా రెడ్డి, సురేష్ , చీఫ్ ఇన్ఫర్మేషన్ ఇంజినీర్ రాధా కిషన్, ప్రాంతీయ సమాచార ఇంజినీర్ జయరామ్ మూర్తి, రాములు, అకౌంట్స్ ఆఫీసర్ పద్మ కుమారి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# మెట్రో రైలు మార్గాలపై సీఎం సమీక్షా



**-టెండర్లు నిలిపి వేయాలని ఆదేశాలు**

**టి మీడియా, డిసెంబర్ 14, హైద్రాబాద్ :** నగరంలో మెట్రో రైలు మార్గాల విస్తరణ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా ఎయిర్‌పోర్టు మెట్రో ప్రాజెక్టుపై ఆరా తీశారు. ఓఆర్ఆర్ వెంట జీవో 111 ప్రాంతంలో మెట్రో ఎలైన్‌మెంట్‌ను రూపొందించడంపై అధికారులను ప్రశ్నించారు. ఇప్పటికే అక్కడ ఓఆర్ఆర్ ఉన్న నేపథ్యంలో.. రాయదుర్గం నుంచి శంషాబాద్ విమానాశ్రయం వరకు నిర్మించాల్సిన మెట్రో టెండర్లను నిలిపివేయాలని ఆదేశించారు. దానికి ప్రత్యామ్నాయంగా ఎంజీబీఎస్ -ఫలక్‌నుమా, చాంద్రాయణగుట్ట, ఎయిర్‌పోర్టు మీదుగా ఎలైన్‌మెంట్ రూపొందించాలని ఆదేశించారు. ఇందులో భాగంగా రెండు మార్గాలను పరిశీలించాలని సూచించారు. చాంద్రాయణగుట్ట, మైలార్‌దేవ్‌పల్లి, జల్‌పల్లి, విమానాశ్రయం పీ7 రోడ్డు ఒక మార్గం కాగా.. చాంద్రాయణగుట్ట, బార్కాస్, పహాడీషరీఫ్, శ్రీశైలం రోడ్డు మార్గాన్నీ అధ్యయనం చేయాలని, ఇందులో ఏదీ తక్కువ ఖర్చు అయితే దానికి ప్రాధాన్యం ఇచ్చి కొత్త ఎలైన్‌మెంట్ రూపొందించాలని సూచించారు. తద్వారా తూర్పు, మధ్య, పాత నగరంలోని అధిక జనాభాకు రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందన్నారు. రాయదుర్గం నుంచి విమానాశ్రయం వరకు మెట్రో లైను నిర్మాణం కోసం గత భారాస ప్రభుత్వం ఎలైన్‌మెంట్‌ను ఖరారు చేసి.. టెండర్లను కూడా పిలిచింది. వాటిని ఆమోదించే దశలో ఎన్నికల షెడ్యూల్ రావడంతో వాటి ఖరారుపై నిర్ణయం తీసుకోలేదు. ఈ లైనుకు దాదాపు రూ.6,250 కోట్ల వ్యయమవుతుందని అంచనా వేశారు. ఈ మార్గానికి హెచ్ఎండీఏ నుంచి రూ.600 కోట్లు ఇస్తున్నట్లు అప్పటి ప్రభుత్వం ప్రకటించింది. ఎన్నికల అనంతరం కొత్త ప్రభుత్వం కొలువుదీరగా.. ఈ లైన్ విషయంలో సర్కారు వైఖరిలో మార్పు వచ్చింది. శంషాబాద్ నుంచి విమానాశ్రయానికి ఓఆర్ఆర్ ఉండటంతో ఈ కారిడార్‌లో మెట్రో లైను అవసరం లేదని ముఖ్యమంత్రి రేవంత్ భావిస్తున్నారు. సచివాలయంలోని తన కార్యాలయంలో బుధవారం మెట్రోపై ఆయన సమీక్ష చేశారు.

**పాతబస్తీ మెట్రో పూర్తి చేయకపోవడంపై అసంతృప్తి**

మెట్రో మొదటి దశలో ఒప్పందం మేరకు పాతబస్తీలోని ఎంజీబీఎస్ నుంచి ఫలక్‌నుమా వరకు 5.5 కిలోమీటర్ల మార్గాన్ని ఎల్‌అండ్‌టీ హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ పూర్తి చేయకపోవడంపై సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనిపై విచారణ చేసి పూర్తి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. విమానాశ్రయం మెట్రోపైనా పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలన్నారు. మూసీ కారిడార్‌లో నాగోలు నుంచి గండిపేట వరకు ఎంజీబీఎస్‌ను కలుపుతూ ఈస్ట్, వెస్ట్ రోడ్డు కమ్ మెట్రో రైలును మాస్టర్ ప్లాన్‌లో చేర్చాలని సూచించారు.

# రైల్వే పాసుల సంగతేమిటీ.?

**- రైల్వే మంత్రి సమాధానంపై**

**ఎంపీ నామ అసంతృప్తి**

**- లోక్ సభలో కేంద్ర ప్రభుత్వాన్ని**

**ప్రశ్నించిన ఎంపీ నామ**



**టీ మీడియా, డిసెంబర్ 14, న్యూఢిల్లీ :** దేశ వ్యాప్తంగా వివిధ పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా సంస్థల్లో పని చేస్తున్న జర్నలిస్టులకు సంబంధించి నిలుపుదల చేసిన రైల్వే పాసులను సత్వరమే పునరుద్ధరించి, తగిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు లోక్ సభలో కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలను తెలియజేయాలని నామ కోరారు. ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియాలో పని చేసే జర్నలిస్టులకు రాయితీపై రైల్వే పాస్ సౌకర్యం ఇప్పుడు అమలు చేయబడుతుందో లేదో తెలపాలని కోరారు. ఒకవేళ రాయితీపై జర్నలిస్టులకు రైల్వే పాసులు ఇవ్వకుంటే అందుకు గల కారణాలను చెప్పాలని నామ కేంద్రాన్ని ప్రశ్నించారు. అదేవిధంగా తక్కువ ఆదాయ పేద వారి కోసం నెలవారీ ఇజ్జత్ సీజన్ టిక్కెట్లు, పాస్‌ల పథకం అమలులో ఉందా? లేదా? అని కూడా నామ అడగడంతో కేంద్ర రైల్వే , సమాచార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ స్పందించి సమాధానం ఇచ్చారు. భారతీయ రైల్వే ఎల్లప్పుడూ సమాజంలోని అన్ని వర్గాల వారికి సరైన సేవలందించడమే కాకుండా వారికి 2019 - 2020 లో వివిధ పథకాల కింద రూ.59,837 కోట్ల సబ్సిడీని అందించిందన్నారు. రైల్వేలో ప్రయాణించే ప్రతి వ్యక్తికి సగటున 53 శాతం రాయితీ ఇస్తున్నామని చెప్పారు.వివిధ కేటగిరీలకు చెందిన దివ్యా%శీ%గులు, రోగులు, విద్యార్థులకు రాయితీలిస్తున్నట్లు పేర్కొన్న కేంద్ర మంత్రి జర్నలిస్టుల రాయితీ రైల్వే పాసుల గురించి మాట్లాడకపోవడం పట్ల నామ నాగేశ్వరరావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.



## టిఎంసి ఎంపి డెరెక్ ఒబ్రెయిన్‌పై సస్పెన్షన్ వేటు

**టీ మీడియా, డిసెంబర్ 14, న్యూఢిల్లీ :**
తృణమూల్ కాంగ్రెస్ ఎంపి డెరెక్ ఒబ్రెయిన్‌పై రాజ్యసభ సస్పెండ్ వేటు వేసింది. చైర్మన్ ఆదేశాలను ధిక్కరించడంతో పాటు దుష్ప్రవర్తన కారణంగా శీతాకాల సమావేశాలు పూర్తయ్యేంతవరకు ఆయనను సస్పెండ్ చేస్తున్నట్లు చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ పేర్కొన్నారు. గురువారం సభ ప్రారంభం కాగానే భద్రతా వైఫల్యం అంశంపై చర్చ జరపాలంటూ ప్రతిపక్షాలు వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి. ఇతర కార్యకలాపాలను రద్దు చేయాలని కోరడంతో పాటు ఈ అంశంపై కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా సమాధానమివ్వాలని పట్టుబట్టాయి. ఈ నోటీసులను చైర్మన్, స్పీకర్‌లు తిరస్కరించారు. అయితే చర్చ జరపాల్సిందేనని డెరెక్ పట్టుబట్టారు. ఆయనను వెంటనే సభ నుండి వెళ్లిపోవాలని చైర్మన్ ధన్‌ఖర్ ఆదేశించారు. తాను సభను వదిలి వెళ్లనని, చైర్‌ను ధిక్కరిస్తానని, నిబంధనలను గౌరవించనని ఒబ్రెయిన్ చెప్పారు. ఇది తీవ్రమైన దుష్ప్రవర్తన. ఈ ఘటన సిగ్గు చేటని పేర్కొంటూ.. శీతాకాల సమావేశాల ముగింపు వరకు ఒబ్రెయిన్‌పై సస్పెన్షన్ వేటు వేస్తున్నట్లు చైర్మన్ ప్రకటించారు.

## నేను పట్టిసీమ కట్టాననే నీటిని విడుదల చేయలేదు

**- జగన్‌పై చంద్రబాబు ఫైర్**



**టీ మీడియా, డిసెంబర్ 14, అమరావతి:**
మిచౌంగ్ తుఫాను వల్ల రైతులకు చాలా నష్టం సంభవించిందని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ..15 జిల్లాల్లో 25 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. తుపాను హెచ్చరికలు చేసినా ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉందని విమర్శించారు. హెచ్చరికలను పరిగణనలోకి తీసుకుంటే పంట నష్టం, ప్రాణ నష్టం తగ్గించొచ్చన్నారు. పంట నష్టాన్ని నివారించే పరిస్థితులున్నా.. ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. పట్టిసీమ నీటిని విడుదల చేసి ఉంటే పంట ముందుగానే చేతికి వచ్చేదన్నారు. నవంబర్, డిసెంబర్ నెలల్లో వచ్చే తుపానుల బారి నుంచి పంటలు కాపాడుకునేవాళ్లమన్నారు. తాను పట్టిసీమ కట్టానని జగన్ నీటిని విడుదల చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు ప్రభుత్వాన్ని తంతారని భయంతో విధిలేని పరిస్థితుల్లో పట్టిసీమ నుంచి నీటిని విడుదల చేశారని.. కానీ అప్పటికే ఆలస్యమైందన్నారు. పంటలు తుపాను బారిన పడ్డాయన్నారు. ప్రాజెక్టుల మెయిన్టెన్సును పట్టించుకోవడం లేదని.. అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకెళ్లిందని తెలిపారు. పులిచింతల, గుండ్లకమ్మ ప్రాజెక్టుల గేట్లు కొట్టుకుపోయాయన్నారు. గేట్ల రిపేర్లు చేయడం లేదని.. నిర్వాహణ కూడా అధ్వాన్నంగా ఉందని వ్యాఖ్యలు చేశారు. రిపేర్లు చేయడానికి కాంట్రాక్టర్లు కూడా ముందుకు రాని పరిస్థితి నెలకొంది. పంట కాల్వల నిర్వహణ సరిగా చేయడం లేదన్నారు. సీఎం కానీ.. మంత్రులు కానీ కనీస చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. వ్యవస్థలు నాశనం చేశారని చంద్రబాబు నాయుడు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

## 'వైఎస్సార్ సుజలధార'ను ప్రారంభించిన సీఎం జగన్



**టీ మీడియా, డిసెంబర్ 14, శ్రీకాకుళం :**
శ్రీకాకుళం జిల్లా కంచిలి మండలం మఖరాంపురం జాతీయ రహదారి పక్కన రూ.700 కోట్లతో నిర్మించిన వైఎస్సార్ సుజల ధార సురక్షిత తాగునీటి ప్రాజెక్టుని సిఎం జగన్మోహన్ రెడ్డి గురువారం ప్రారంభించారు. తొలుత శిలాఫలకం ఆవిష్కరణ చేసి పంపు హౌస్‌లో బటన్ నొక్కి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉద్దానం ప్రాంతంలో కళ్లెదుటే కిడ్నీ సమస్య కనిపిస్తున్నా గతంలో ఏ ప్రభుత్వాలు చొరవచూపలేదని చెప్పుకొచ్చారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.785 కోట్లతో ఉద్దానం వ్యాధిగ్రస్తుల సముస్యకు శాశ్వత పరిష్కారాన్ని చూపించామని సీఎం వైఎస్ జగన్ వెల్లడించారు. ఉద్దానం ప్రాంతంలో దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధులు (క్రానిక్ కిడ్నీ డిసీజెస్) ప్రబలంగా ఉన్న ఏడు మండలాల్లోని అన్ని గ్రామాలకు 'వైఎస్ఆర్ సుజలధార' ప్రాజెక్టు ద్వారా శుద్ధి చేసిన రక్షిత తాగునీరు అందించబోతున్నట్లు వెల్లడించారు. హిరమండలం రిజర్వాయర్ నుంచి నీటిని తీసుకుని శుద్ధి చేసి పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల పరిధిలో 7 మండలాల్లోని 807 గ్రామాలకు రక్షిత నీటి సరఫరా అందించబోతున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో ప్రస్తుతం ఉన్న 6.78 లక్షల జనాభా 2051 నాటికి 7.85 లక్షలకు చేరుతుందన్న అంచనాతో అప్పటి అవసరాలకు కూడా సరిపోయేలా ఒక్కొక్కరికి రోజుకు 100 లీటర్ల చొప్పున నీటి సరఫరా చేసేలా ప్రాజెక్టు నిర్మాణం చేసినట్లు వెల్లడించారు. ఇప్పటికే 613 గ్రామాలకు నీటి సరఫరా జరుగుతుందని సీఎం వైఎస్ జగన్ వెల్లడించారు. అనంతరం పలాసలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్-సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని ప్రారంభించారు. ఆయన వెంట పలువురు మంత్రులతో పాటు, జిల్లా అధికారులు ఉన్నారు.

## పదవీ బాధ్యతలు స్వీకరించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**టీ మీడియా, డిసెంబర్ 14, హైదరాబాద్:**
రాష్ట్ర సమాచార, రెవిన్యూ, గృహనిర్మాణ శాఖా మంత్రిగా పొంగులేటి శ్రీనివాస రెడ్డి గురువారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య భాద్యతలు స్వీకరించారు. ఈ పదవీ స్వీకార కార్యక్రమానికి మంత్రి కుటుంబ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్బంగా మంత్రిని ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, వేముల వీరేశం, ఆదినారాయణ, బాలు నాయక్, ఆది శ్రీనివాస్, యశస్విని రెడ్డి తోపాటు పలువురు సీనియర్ నాయకులు రేణుకా చౌదరి, రామసహాయం సురేందర్ రెడ్డి, రెవిన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ఆర్ అండ్ బీ కార్యదర్శి శ్రీనివాస రాజు, సమాచార పౌర సంబంధాల శాఖ కమీషనర్ కె. అశోక్ రెడ్డి, సమాచార శాఖ డైరెక్టర్ రాజమౌళి, అడిషనల్ డైరెక్టర్ నాగయ్య, జేడీ లు జగన్, శ్రీనివాస్, వెంకట రమణ, డీడీ లు మధు సూధన్, హాష్మి, రాజా రెడ్డి, సీఐఈ రాధా కిషన్, వివిధ శాఖల ఉన్నతాధికారులు మంత్రిని కలసి శుభాకాంక్షలు తెలిపారు.

## రుతుస్రావం వైకల్యం కాదు : కేంద్ర మంత్రి స్మృతీ ఇరానీ



**టీ మీడియా, డిసెంబర్ 14, న్యూఢిల్లీ :**
మహిళల్లో జరిగే రుతుస్రావం వైకల్యం కాదు అని కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి శాఖ మంత్రి స్మృతీ ఇరానీ అన్నారు. నెలసరి అయ్యే మహిళలకు పెయిడ్ లీవ్ ఇవ్వాలని ఆర్జేడీ నేత మనోజ్ కుమార్ జా రాజ్యసభలో వేసిన ప్రశ్నకు ఆమె బదులు ఇచ్చారు. పెయిడ్ లీవ్‌ను వ్యతిరేకిస్తున్నట్లు ఆమె చెప్పారు. మహిళలకు రుతుస్రావం కావడం సమస్య కాదు అని, నెలసరి, రుతుక్రమం వైకల్యమే కాదు అన్నారు. ఇది మహిళల జీవితాల్లో సహజమైన ప్రక్రియ అని మంత్రి స్మృతీ ఇరానీ తెలిపారు. మహిళా ఉద్యోగులకు ఇచ్చే లీవ్‌ల అంశంలో ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారని ఆర్జేడీ నేత జా ప్రశ్న వేశారు. రుతుస్రావం వంకతో సమాన అవకాశాల్ని దూరం చేయడం కరెక్టు కాదు అని ఆమె అన్నారు. నెలసరి అయ్యే మహిళల ఆరోగ్యం విషయంపై తమ ప్రభుత్వం ఓ ముసాయిదాను తయారు చేసిందని మంత్రి తెలిపారు. 10 నుంచి 19 ఏళ్ల మధ్య అమ్మాయిల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ప్రత్యేక స్కీమ్‌ను అమలు చేస్తోందన్నారు.

## షాపింగ్ మాల్ లో భారీ అగ్నప్రమాదం

**టి మీడియా, డిసెంబర్ 14,కామారెడ్డి:**
జిల్లా కేంద్రంలోని అయ్యప్ప షాపింగ్ మాల్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. బుధవారం అర్ధరాత్రి 11.30 గంటల ప్రాంతంలో చెలరేగిన మంటలు.. క్రమంగా షాపింగ్ మాల్ నాలుగంతస్తులకు వ్యాపించాయి. మంటల్లో మాల్‌లోని సామగ్రి కాలి బూడిదైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది.. ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. జేసీబీ సాయంతో షాపింగ్ మాల్ షట్టర్లను తొలగించి మంటలను ఆర్పేందుకు యత్నిస్తున్నారు. ఉదయం 7 గంటల వరకు రెండు అంతస్తుల్లో మంటలు అదుపులోకి తెచ్చారు. మిగిలిన రెండు అంతస్తుల్లో మంటలు ఇంకా అదుపులోకి రాలేదు. అగ్నికీలలు భారీగా ఎగసిపడుతుండటంతో పరిసర ప్రాంతాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ప్రమాదంలో ఆస్తి నష్టం రూ.కోట్లలో ఉండవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రమాదం ఎలా సంభవించిందనే దానిపై ఆరా తీస్తున్నారు.

# జగన్ నిర్ణయంతో అంధకారంలో 83 వేల మంది విద్యార్థుల భవిష్యత్

**- నాదెండ్ల మనోహర్**



**టీ మీడియా, డిసెంబర్ 14, తాడేపల్లి :**
ప్రభుత్వ నిర్ణయాల వల్ల 85,350 మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతోందంటూ ఫైర్ అయ్యారు. జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ సీబీఎస్ఈ విద్యార్థుల భవితవ్యంపై నాదెండ్ల సీరియస్ కామెంట్లు చేశారు. ప్రభుత్వ తప్పిదాల వల్ల 85 వేల మంది విద్యార్థులు పరీక్షలు రాయలేకపోతున్నారని మండిపడ్డారు. మంగళగిరి పార్టీ కార్యాలయంలో ఆయన నేడు మీడియా సమావేశంలో మాట్లాడుతూ సీబీఎస్ఈ స్కూళ్లల్లో చదువుతున్న విద్యార్థుల పరీక్షల నిమిత్తం ప్రభుత్వం కట్టాల్సిన ఎగ్జామినేషన్ ఫీజు ఇప్పటి వరకు కట్టలేదన్న ఆయన ఈ మొత్తం సుమారుగా రూ. 2 కోట్లకు పైగా ఉంటుంది. ఈ 85 వేల మంది విద్యార్థులు పరీక్షలు రాయలేకపోతే.. వారి పరిస్థితి ఏంటి? అని ప్రశ్నించారు. విద్యార్థులను గ్లోబల్ సిటిజన్స్‌గా మారుస్తున్నామంటూ వారిని జీవితాలను నిర్వీర్యం చేస్తోందన్నారు. అయితే, ఈ పాపంలో మంత్రి బొత్స సత్యనారాయణ తప్పేం లేదు.. కానీ, జగన్ మామ చేసిన పాపం విద్యార్థులకు శాపంగా మారిందన్నారు. " రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని 44,639 పాఠశాలల్ని 2024 నాటికి సీబీఎస్ఈ కిందకు తెస్తామని జగన్ సర్కార్ చెప్పింది.. కానీ, కేవలం 1000 స్కూళ్లకే సీబీఎస్ఈ అఫిలియేషన్ తీసుకురాగలిగారని.. ఆ వేయి పాఠశాలల్లో కూడా విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల్లేవు అని దుయ్యబట్టారు నాదెండ్ల.. పరీక్షలు నిర్వహించడానికి వీల్లేని పరిస్థితుల్లో వేయి సీబీఎస్ఈ పాఠశాలలు ఉన్నాయి. వేయి పాఠశాలల్లో సైన్స్ లాబరేటరీలు ఏర్పాటు చేయాల్సి ఉండగా.. కేవలం 700కు పైగా పాఠశాలల్లో మాత్రమే ఏర్పాటు చేశారు. అలాగే, లైబ్రరీలు, కంప్యూటర్ ల్యాబ్‌లు కూడా ఏర్పాటు చేయలేదు. 40 వేలకు పైగా కంప్యూటర్లు కొనుగోలు చేయాల్సి ఉండగా కేవలం 12 వేల కంప్యూటర్లు మాత్రమే ఏర్పాటు చేశారు. ఈ వసతులు లేనిదే సీబీఎస్ఈ పరీక్షలు రాయడం కుదరదు. ఈ విద్యార్థులు సీబీఎస్ఈ పరీక్షలు రాయాలా..? స్టేట్ సిలబస్ పరీక్షలు రాయాలా..? బిడ్డల భవిష్యత్తును ఇంత దారుణంగా నాశనం చేస్తారా..? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బిడ్డల భవిష్యత్తును నాశనం చేస్తున్నందుకు జగన్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు నాదెండ్ల మనోహర్.. సీబీఎస్ఈనే అమలు చేయలేని వారు.. ఐబీ సిలబస్ ఎలా అమలు చేస్తారు..? మరో రెండు నెలల్లో పరీక్షలు రాయాల్సి ఉండగా 85 వేల విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటారా..?" అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు.

## హైదరాబాద్ లో రూ.కోటి విలువైన గంజాయి పట్టివేత

**టీ మీడియా, డిసెంబర్ 14, హైదరాబాద్ :**
తెలంగాణ మీదుగా ఏపీ నుంచి యూపీ గంజాయి స్మగ్లింగ్ ముఠాకు హైదరాబాద్ పోలీసులు బ్రేక్ వేసి.. షాక్ ఇచ్చారు. రాచకొండ సీపీ సుదీర్ బాబు సమాచారం మేరకు, రాచకొండ పరిధిలో గంజాయి స్మగ్లింగ్ ముఠా ను ఎల్ బీనగర్ స్పెషల్ ఆపరేషన్ టీమ్ బృందం అరెస్ట్ చేసి రూ. కోటి విలువైన 360 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుంది. వాహనాల తనిఖీల్లో రాజమండ్రి నుంచి హైదరాబాద్ మీదుగా ఉత్తర ప్రదేశ్ కు గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న ముఠాను ఎస్ ఓ టీ అదుపులోకి తీసుకుంది. ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. వాహనాల్లో గంజాయి ని తరలిస్తున్న సమయంలో ఒక పైలెట్ వాహనం తో వెళ్లారు. పోలీసులను గమనించి సరుకును దారి మళ్లిస్తారు. ఈ కేసులో యూపీ కి చెందిన వికాస్, అబ్రార్, అమిరుద్దీన్ లను అరెస్ట్ చేసి నాలుగు మొబైల్స్, ఒక కారు స్వాధీనం చేసుకున్నామని, డ్రగ్స్, గంజాయి రవాణాపై ప్రభుత్వం చాలా సీరియస్ గా ఉందని, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మాదక ద్రవ్యాల పై స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తున్నామని, డ్రగ్స్, గంజాయి సరఫరా చేసినా, కొనుగోలు చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని రాచకొండ సీపీ సుధీర్ బాబు వివరించారు.

# బోరుబావిలో పసి బిడ్డ..

**- కాపాడిన రెస్క్యూ సిబ్బంది**



**టీ మీడియా, డిసెంబర్ 14, భువనేశ్వర్:**
అప్పుడే పుట్టిన పసి బిడ్డను బోరుబావిలో పడేశారు. పసి పాప ఏడ్పు విన్న స్థానికులు పోలీసులు, ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. రెస్క్యూ సిబ్బంది ఏడు గంటలపాటు శ్రమించి నవజాత శిశువును కాపాడారు. ఒడిశాలోని సంబల్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. లారిపాలి గ్రామంలో వినియోగంలో లేని బోర్‌వెల్‌లో అప్పుడే పుట్టిన పసి బాలికను పడేశారు. మంగళవారం మధ్యాహ్నం 2.30 గంటలకు పసి బిడ్డ ఏడ్పు విన్న గ్రామస్తులు పోలీసులు, ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. దీంతో వారు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. వైద్య బృందాలను రప్పించి బోరుబావిలోకి ఆక్సిజన్ సరఫరా చేశారు. కాగా, భువనేశ్వర్ నుంచి ప్రత్యేక విమానంలో అధునాతన కెమెరాను రప్పించారు. బోరుబావిలోని 13 అడుగుల లోతులో పసి బాలిక చిక్కుకున్నట్లు గుర్తించారు. జేసీబీలతో తవ్వకాలు చేపట్టారు. సుమారు ఏడు గంటలపాటు రెస్క్యూ సిబ్బంది శ్రమించారు. చివరకు మంగళవారం రాత్రి 9.40 గంటలకు ఆ పసి బాలికను సురక్షితంగా బోరువెల్ నుంచి బయటకు తీసి కాపాడారు. వెంటనే బుర్లా వీఐఎంఎస్ఏఆర్ ఆసుపత్రిలోని ప్రత్యేక నవజాత సంరక్షణ విభాగానికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పసి బాలిక ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. మరోవైపు నవజాత శిశువును బోర్‌వెల్‌లో పడేసిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితులను గుర్తించేందుకు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

# శ్రీకృష్ణ జన్మభూమి భూవివాదం

**- సర్వేకు హైకోర్టు గ్రీన్‌సిగ్నల్**



**టీ మీడియా, డిసెంబర్ 14, ప్రయాగ్‌రాజ్:**
యూపీలోని మధురలో ఉన్న శ్రీకృష్ణ జన్మభూమి భూవివాదం గురించి గురువారం అలహాబాద్ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. మధురలోని షాహీ ఇద్గా మసీదులో సర్వే చేపట్టాలని హైకోర్టు తెలిపింది. అయితే సర్వే నిర్వహించేందుకు కావాల్సిన ప్యానెల్ సభ్యుల గురించి సోమవారం కోర్టు ప్రకటన చేసే అవకాశాలు ఉన్నాయి. ఇటీవల వారణాసిలోని జ్ఞానవాపి మసీదులో కూడా కోర్టు ఆదేశాల ప్రకారం సర్వే చేపట్టిన విషయం తెలిసిందే. షాహి ఈద్గా మసీదును 17వ శతాబ్ధంలో నిర్మించారు. కోర్టు నియమిత కమీషనర్ ఆధ్వర్యంలో సర్వే చేపట్టనున్నారు. శ్రీ కృష్ణుడు జన్మించిన స్థలంలో ముస్లింలు మసీదు నిర్మించినట్లు హిందూవాదులు ఆరోపిస్తున్నారు. హిందూ సేనకు చెందిన విష్ణు గుప్త సర్వే కోసం డిమాండ్‌చేశారు. విష్ణు గుప్త దాఖలు చేసిన పిటీషన్‌ను స్థానిక కోర్టు గత డిసెంబర్‌లో స్వీకరించింది. అయితే ముస్లింలు అభ్యంతరం పిటీషన్ దాఖలు చేశారు. తాజా తీర్పును వ్యతిరేకిస్తూ ముస్లింలు సుప్రీంకోర్టును ఆశ్రయించే అవకాశాలు ఉన్నాయి. శ్రీకృష్ణ జన్మస్థానంలో ఉన్న మొత్తం 13.37 ఎకరాల భూమిపై హిందువులకే హక్కును కల్పించాలని హిందూసేన డిమాండ్ చేస్తోంది. ఇక్కడ ఉన్న కాత్ర కేశవ దేవ్ ఆలయాన్ని కూల్చి.. దాని స్థానంలో మసీదును నిర్మించినట్లు ఆరోపణలు ఉన్నాయి. మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు ఆదేశాలతో ఆ అక్రమ నిర్మాణం జరిగినట్లు తెలుస్తోంది. శ్రీ కృష్ణ జన్మస్థానం గురించి 1968లో ఓ ఒప్పందం జరిగింది. సేవా సంస్థాన్, షాహీ మజీద్ ఈద్గా ట్రస్టు మధ్య సంతకాలు జరిగాయి. ఆ ఒప్పందం ప్రకారం శ్రీకృష్ణ జన్మభూమికి 10.9 ఎకరాలు, మసీదుకు 2.6 ఎకరాలు ఇవ్వడం జరిగింది. కృష్ణ జన్మభూమి-షాహి మజ్జీద్ మధ్య మొత్తం 18 ఎకరాల గురించి వివాదం ఉన్నట్లు స్పష్టమవుతోంది.

## గ్రూప్-1, 2 అభ్యర్థుల వయోపరిమితిని 44 ఏళ్లకు పెంచాలి



**- నారా లోకేశ్**

**టీ మీడియా, డిసెంబర్ 14, అమరావతి:**
గ్రూప్-1, 2 పోటీ పరీక్షలకు హాజరయ్యే ఉద్యోగార్థుల వయో పరిమితిని 44 ఏళ్లకు పెంచాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ డిమాండ్ చేశారు. వార్షిక జాబ్ క్యాలెండర్ జారీలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి జగన్‌కు లేఖ రాశారు. ఉద్యోగాల భర్తీలో తెలంగాణ విధానాన్ని ఏపీలోనూ అమలు చేయాలని లేఖలో పేర్కొన్నారు. నాలుగున్నరేళ్ల నిర్లక్ష్యం యువత భవితను నాశనం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలు దగ్గర పడుతున్నందున నోటిఫికేషన్ల పేరుతో మరోసారి వంచనకు సిద్ధమయ్యారని లోకేశ్ విమర్శించారు. కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందాలనేదే వైసిపి కుట్ర అని లోకేశ్ విమర్శించారు. అధికారంలోకి రాకముందు చాలా హామీలిచ్చారని.. ప్రభుత్వం ఏర్పాటు చేశాక ఒక్కటి కూడా నెరవేర్చలేదని ఆరోపించారు. ఎవరైనా ప్రశ్నిస్తే బెదిరిస్తున్నారని, అక్రమ కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. యువగళం పాదయాత్రలో భాగంగా అనకాపల్లి జిల్లా యలమంచిలిలో విశ్రాంత ఉద్యోగులతో లోకేశ్ ముఖాముఖి మాట్లాడారు. పేదవాళ్లకూ వైసిపి దోపిడీదారులకు మధ్య ఎన్నికలు జరగబోతున్నాయని చెప్పారు. అడ్డగోలుగా దోచుకోవడాన్నే వైసిపి పనిగా పెట్టుకుందని అన్నారు. ఇసుక, మద్యం ఇలా ప్రతి దాంట్లో దోచుకుంటున్నారని మండిపడ్డారు. ఆరోగ్యశ్రీని మొత్తం ప్రక్షాళన చేయాల్సిన అవసరముందన్నారు.

# వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమే



**-కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి,**
**-మాజీమంత్రికిడారి శ్రావణ్ కుమార్**

**టి మీడియా, డిసెంబర్14, పాలకొండ :**
అరకు పార్లమెంట్ నియోజక వర్గ పరిధి లో ఉన్న మన్యం జిల్లా పాలకొండ నియోజకవర్గంలో తెలుగుదేశం నియోజకవర్గస్థాయి సమావేశం పాలకొండ తెలుగు దేశం పార్టీ ఇంచార్జీ నిమ్మక జయకృష్ణ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ అరుకు పార్లమెంటు అధ్యక్షులు మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొని ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో తెలుగుదేశం పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వచ్చేది తెలుగుదేశం పార్టీయేనని కార్యకర్తలు సైనికుల పనిచేయవలసిన సమయం ఆసన్నమైందని వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమం శూన్యమని అభివృద్ధి సంక్షేమ ఫలాలు ప్రజలకు అందాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వాలని చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతున్నారు అన్న భయం వైసీపీకి పట్టిందని ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైసిపి ప్రభుత్వం పై ప్రజలు ఆగ్రహంగా ఉన్నారని పార్టీ కోసం కష్టపడిన వారికి కచ్చితంగా గుర్తింపు వస్తుందని మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ తో పాటు పాలకొండ ఇంచార్జీ నిమ్మక జయక్రిష్ణ పరిశీలకులు కలమట సాగర్ రాష్ట్ర కార్యదర్శి అప్పలనాయుడు మండల అధ్యక్షులు రామానాయుడు రవి నాయుడు ఉదయ భాస్కర్ సంతోష్ కుమార్ టీడీపీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కరాచీ బేకరీలో పేలిన సిలిండర్

**- ఆరుగురి పరిస్థితి విషమం**

**టీ మీడియా, డిసెంబర్ 14, హైదరాబాద్:**
హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో ఉన్న కరాచీ బేకరీలో భారీ ప్రమాదం జరిగింది. బేకరీ కిచెన్‌లో గ్యాస్ సిలిండర్ పేలింది. దీంతో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉన్నది. గాయపడినవారిని బేకరీ యాజమాన్యం దవాఖానకు తరలించింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. పేలుడు ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాద ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. 15 మంది కార్మికులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని వైద్య, ఆరోగ్య శాఖ ముఖ్యకార్యదర్శిని ఆదేశించారు. గాయపడినవారిలో ఎక్కువ మంది ఉత్తరప్రదేశ్‌కు చెందిన వారే ఉన్నారని ముఖ్యమంత్రికి అధికారులు తెలియజేశారు.

## బాలవికాస నీటి శుద్ధి కరణ కేంద్రం ప్రారంభోత్సవం



**టి మీడియా, డిసెంబర్ 14, ఓదెల :**
పెద్దపెల్లి జిల్ల ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలో బాలవికాస నీటి శుద్ధికరణ కేంద్రం నిర్మించడం జరిగింది, షెడ్ పూర్తి నిర్వహణకు గాను, తన సొంత డబ్బులతో, సుమారుగా 4 లక్షల రూపాయలతో రిటైర్డ్ టీచర్ కాసర్ల నరేందర్ రెడ్డి, గ్రామం మీద ఉన్న మక్కువతో,వారి సతీమణి, కీర్తిశేషులు కాసర్ల పూలమ్మ, వారి జ్ఞాపకార్ధంగా షెడ్డు నిర్మించడం జరిగింది,ఈ కార్యక్రమంలో, సర్పంచ్ ఆళ్ల రాజిరెడ్డి, సీనియర్ మేనేజర్, కందుల ప్రతాప్ రెడ్డి, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్, వై బాల మోహన్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్, ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, అంబాల కొమురయ్య,వాటర్ ప్లాంట్ చైర్మన్,ఆళ్ల సుమన్ రెడ్డి, వార్డు సభ్యులు, వాటర్ ప్లాంట్ సభ్యులు, మహిళలుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం, వాటర్ ప్లాంట్ షెడ్ నిర్మాణ దాత, నరేందర్ రెడ్డి గారికి సన్మానం చేయడం జరిగింది.




## ఆర్ఎన్ఎస్ పరీక్ష హైదరాబాద్లోనే నిర్వహించాలి

**- క్రాంతికీన్ అకాడమీ ప్రిన్సిపల్ కళ్యాణి**

**టీ మీడియా, డిసెంబర్ 14, జవహర్ నగర్ :**
ఆర్ఎన్ఎస్ పరీక్ష కేంద్రాన్ని హైదరాబాద్లో నిర్వహించాలని ప్రభుత్వాన్ని క్రాంతికీన్ అకాడమీ ప్రిన్సిపల్ కళ్యాణి విజ్ఞప్తి చేశారు. వేలాది మంది విద్యార్థులు పరీక్షకు అప్లై చేసుకున్నారని పరీక్షను ఇతర రాష్ట్రాల్లో కాకుండా హైదరాబాద్లోనే నిర్వహించాలని గురువారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా కళ్యాణి మాట్లాడుతూ పేద విద్యార్థులు బెంగుళూరు, పుణే, చెన్నైవంటి ప్రాంతాలకు వెళ్ళలేరని, ఆర్థిక ఇబ్బందులకు గురౌతారని ప్రభుత్వం పునరలోచనచేసి ఈ నెల 17నిర్వహించే ఆర్ఎన్ఎస్ఎస్ సెంటర్లు తెలంగాణలో కూడా పెట్టాలని విజ్ఞప్తి చేశారు. మిలటరి స్కూల్స్ తెలంగాణలో మరిన్ని పెంచాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, గిరిధర్, విద్యార్థులు పాల్గొన్నారు.



## వ్యవసాయ కళాశాలలో క్రీడోత్సవాలు ప్రారంభం

**- అసోసియేట్ డీన్ డా. కె ఎస్ ఎస్ నాయక్**

**టీ మీడియా, డిసెంబర్ 14, మహానంది:** మహానంది ఫారంలోని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ కళాశాలలో ఈ నెల 19,20,21, తేదీ వరకు ఇంటర్ కాలేజస్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్టు అసోసియేట్ డీన్ డాక్టర్ కె ఎస్ ఎస్ నాయక్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాల ఆవరణతోపాటు నంద్యాల ప్రభుత్వ కె వి ఎస్ సి కళాశాల, ఎస్ పి జి మైదానాల్లో క్రీడలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీలకు 13 కళాశాలలు ఉంటాయని, ఇందులో ఏడు ప్రభుత్వ ఆరు ప్రైవేట్ కళాశాలలోని 600 మంది విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీలకు ఇన్చార్జి డాక్టర్ శారదా జయలక్ష్మి, సాంబశివరావు, కరుణాసాగర్, మహానంది దేవస్థానం ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి తో పాటు పలువురు ఉన్నత అధికారులు పాల్గొంటారని, అదేవిధంగా ఈనెల 27వ తేదీన బోర్డు సమావేశం కూడా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్లు డాక్టర్ సతీష్ రాహుల్, డాక్టర్ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



## షాపింగ్ మాల్ లో భారీ అగ్నిప్రమాదం

**టి మీడియా, డిసెంబర్ 14,కామారెడ్డి:**
జిల్లా కేంద్రంలోని అయ్యప్ప షాపింగ్ మాల్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. బుధవారం అర్ధరాత్రి 11.30 గంటల ప్రాంతంలో చెలరేగిన మంటలు.. క్రమంగా షాపింగ్ మాల్ నాలుగంతస్తులకు వ్యాపించాయి. మంటల్లో మాల్‌లోని సామగ్రి కాలి బూడిదైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది.. ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. జేసీబీ సాయంతో షాపింగ్ మాల్ షట్టర్లను తొలగించి మంటలను ఆర్పేందుకు యత్నిస్తున్నారు. ఉదయం 7 గంటల వరకు రెండు అంతస్తుల్లో మంటలు అదుపులోకి తెచ్చారు. మిగిలిన రెండు అంతస్తుల్లో మంటలు ఇంకా అదుపులోకి రాలేదు. అగ్నికీలలు భారీగా ఎగసిపడుతుండటంతో పరిసర ప్రాంతాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ప్రమాదంలో ఆస్తి నష్టం రూ.కోట్లలో ఉండవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రమాదం ఎలా సంభవించిందనే దానిపై ఆరా తీస్తున్నారు.



## భద్రతా వైఫల్యం'పై మోదీ కీలక భేటీ..

### -లోక్‌సభలో 8 మంది సిబ్బందిపై వేటు

**టి మీడియా,డిసెంబర్ 14,ఢిల్లీ:**
దేశ అత్యున్నత ప్రజాస్వామ్య వేదిక అయిన పార్లమెంటు లో బుధవారం చెలరేగిన అలజడి పెను సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే.. ఈ ఘటనపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ గురువారం కీలక మంత్రులతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, మంత్రులు ప్రహ్లాద్ జోషీ, అనురాగ్ ఠాకూర్, పీయూష్ గోయల్ తదితరులు ఈ భేటీలో పాల్గొన్నారు. భాజపా జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా కూడా సమావేశానికి హాజరయ్యారు.

**ఎనిమిది మంది సిబ్బందిపై వేటు..**
మరోవైపు భద్రతా వైఫల్యంపై లోక్‌సభ సెక్రటేరియట్ చర్యలు చేపట్టింది. ఆ సమయంలో విధుల్లో ఉన్న ఎనిమిది మంది భద్రతా సిబ్బందిని సస్పెండ్ చేసినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి.

## ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలి

**- బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్**



**టీ మీడియా, డిసెంబర్ 14, హైదరాబాద్:**
కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలుచేయాలని బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ డిమాండ్ చేశారు. హామీల అమలుకు నిధులు ఎక్కడి నుంచి తెస్తారో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పాలన్నారు. ఇటలీ నుంచి తెస్తారా లేదా కాంగ్రెస్ పార్టీ ఆఫీసు నుంచి తెస్తారో స్పష్టంచేయాలన్నారు. ఎమ్మెల్యేలుగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఆయన అసెంబ్లీలోని మీడియా పాయింట్‌లో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిందన్నారు. ఆ పార్టీ ప్రభుత్వం తమ యుద్ధం మొదలైందని చెప్పారు. కాంగ్రెస్, ఎంఐఎం ఒకటేనని విమర్శించారు. అక్బరుద్దీన్ ముందుకు ప్రమాణం చేసేది లేదని.. ఆ మాటకు కట్టుబడి ఉన్నామన్నారు. అందుకే స్పీకర్ గడ్డం ప్రసాద్ ముందు ప్రమాణం చేశామన్నారు. అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ ఎవరనేది పార్టీ నిర్ణయిస్తుందని తెలిపారు. మంచివ్యక్తికే బాధ్యతలు అప్పగిస్తుందని, ఫ్లోర్ లీడర్ ఎవరైనా ఎనిమిది మంది ఎమ్మెల్యేలం కలిసే పనిచేస్తామన్నారు. తాను పార్టీ కూలగొడతానని అనలేదని, ఆ పార్టీ నేతలే అసంతృప్తితో ఉన్నారని చెప్పారు.

### పదవీ బాధ్యతలు స్వీకరించిన

## మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**టీ మీడియా, డిసెంబర్ 14, హైదరాబాద్:**
రాష్ట్ర సమాచార, రెవిన్యూ, గృహనిర్మాణ శాఖా మంత్రిగా పొంగులేటి శ్రీనివాస రెడ్డి గురువారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య భాధ్యతలు స్వీకరించారు. ఈ పదవీ స్వీకార కార్యక్రమానికి మంత్రి కుటుంబ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రిని ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, వేముల వీరేశం, ఆదినారాయణ, బాలు నాయక్, ఆది శ్రీనివాస్, యశస్వినీ రెడ్డి తోపాటు పలువురు సీనియర్ నాయకులు రేణుకా చౌదరి, రామసహాయం సురేందర్ రెడ్డి, రెవిన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ఆర్ అండ్ బీ కార్యదర్శి శ్రీనివాస రాజు, సమాచార పౌర సంబంధాల శాఖ కమీషనర్ కె. అశోక్ రెడ్డి, సమాచార శాఖ డైరెక్టర్ రాజమౌళి, అడిషనల్ డైరెక్టర్ నాగయ్య, జేడీ లు జగన్, శ్రీనివాస్, వెంకట రమణ, డీడీ లు మధు సూధన్, హాష్మి, రాజా రెడ్డి, సీఐఈ రాధా కిషన్, వివిధ శాఖల ఉన్నతాధికారులు మంత్రిని కలసి శుభాకాంక్షలు తెలిపారు.




# ఇజ్రాయెల్ దాడుల్లో 89 మంది జర్నలిస్టులు మృతి

**టి మీడియా,డిసెంబర్ 14,గాజా :**
అక్టోబర్ 7వ తేదీ నుంచి ఇజ్రాయెల్ సైన్యం వరుసగా దాడులు చేస్తూనే ఉంది. ఈ దాడుల్లో ఇజ్రాయెల్ సైన్యం దాదాపు 89 మంది జర్నలిస్టుల్ని హతమార్చింది. ఇక్కడ ప్రస్తుత పరిస్థితులపై ప్రపంచానికి సమాచారాన్ని అందజేస్తున్న జర్నలిస్టులను ఇజ్రాయెల్ సైన్యం చంపడాన్ని పాలస్తీనియన్ జర్నలిస్ట్స్ సిండికేట్ (పిజెఎస్) తీవ్రంగా ఖండించింది. తాజాగా ఉత్తర గాజాలో ఇజ్రాయెల్‌కి చెందిన ఓ వ్యక్తి అబేద్ అల్కరీమ్ ఔడా అనే జర్నలిస్టుపై కాల్పులు జరిపాడు. అతను బుధవారం మృతి చెందాడు. అలాగే రష్యా టు డేలో ట్రైనీగా పనిచేస్తున్న మరో మహిళా జర్నలిస్ట్ నెర్మిన్ కవాస్ ఇంటిపై ఇజ్రాయెల్ సైన్యం బాంబులతో దాడి చేసింది. ఈ దాడిలో ఆమె కూడా ప్రాణాలు కోల్పోయింది. ఇప్పటివరకు హత్యకు గురైన జర్నలిస్టుల్లో పదిమంది మహిళా జర్నలిస్టులు ఉన్నట్టు పిజెఎస్ గుర్తించింది. కేవలం జర్నలిస్టుల్ని మాత్రమేకాదు.. వార్తా సంస్థల ప్రధాన కార్యాలయాల్ని కూడా ఇజ్రాయెల్ సైన్యం ధ్వంసం చేసిందని పిజెఎస్ విమర్శించింది. కాగా, హత్యకు గురైన వారిలో అల్ మయాదీన్ ఛానెల్‌కి చెందిన ఇద్దరు లెబనీస్ జర్నలిస్టులు ఫరా ఒమర్, రబీ%ఎ% అల్ మామరి కూడా ఉన్నారు. ఈ నేపథ్యంలో బుధవారం జరిగిన యూరోపియన్ సమ్మిట్ సమావేశంలో పిజెఎస్,




ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్‌జె) ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇజ్రాయెల్ శాశ్వత కాల్పుల విరమణ కోసం ఒత్తిడి తీసుకురావాలని యూరోపియన్ పార్లమెంట్‌లోని ప్రగతిశీల సభ్యులను పిజెఎస్, ఐఎఫ్‌జె ప్రతినిధులు కోరారు. జర్నలిస్టుల హత్యలపై దర్యాప్తు జరిపి నేరస్తులను న్యాయస్థానం ముందుకు తీసుకురావాలని, అందుకు అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (ఐసిసి) ఒత్తిడి చేయాలని వారు అభ్యర్థించారు. ఈ యూరోపియన్ సమ్మిట్ సమావేశంలో పిజెఎస్ అధ్యక్షుడు నాసర్ అబూ బేకర్ మాట్లాడుతూ.. 'గాజాలో నా సహచరులు నీరు, ఆహారం, నివాసం లేక దయనీయ పరిస్థితుల్లో ఉన్నారు. ఇజ్రాయెల్ బాంబు దాడుల కారణంగా చాలామంది జర్నలిస్టులు, వారి కుటుంబాలు నివాసం కోల్పోయి వీధులు, పాఠశాలలు, ఆసుపత్రులు, బహిరంగ ప్రదేశాల్లో ఉంటున్నారు.' అని అన్నారు. ఇక ఈ సమావేశంలో ఐఎఫ్‌జె సెక్రటరీ ఆంథోనీ బెల్లంగర్ మాట్లాడుతూ.. 'వివిధ దేశాల రిపోర్టర్‌లను గాజాలోకి ఇజ్రాయెల్ సైన్యం అనుమతించడం లేదు. ఇజ్రాయెల్ వారి అనుమతిని నిరాకరించడాన్ని నేను తిరస్కరిస్తున్నాను. అంతర్జాతీయ చట్టం నిర్దేశించిన విధంగా కమ్యూనికేటర్‌లను సైనిక లక్ష్యాలుగా పరిగణించరాదు.' అని ఆయన డిమాండ్ చేశారు. అక్టోబర్ 7 నుంచి కొనసాగుతున్న హమాస్-ఇజ్రాయెల్ యుద్ధం వల్ల ఇప్పటివరకు 18,608 మంది పాలస్తీనియన్లు మృతి చెందారు. దాదాపు 50,594 మంది గాయాలపాయ్యారు.

## లోక్‌సభ స్పీకర్‌ను కలిసిన బీజేపీ ఎంపీ..



**-పాసుల జారీపై వివరణ**

**టి మీడియా,డిసెంబర్ 14,న్యూఢిల్లీ:** కర్ణాటకలోని మైసూరు బీజేపీ ఎంపీ ప్రతాప్ సింహా ) గురువారం ఉదయం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లానుకలిశారు. పార్లమెంట్‌భద్రతను ఉల్లంఘించిన నిందితులకు పాస్‌లు జారీ చేయడంపై వివరణ ఇచ్చారు. నిందితుల్లో ఒకరి తండ్రి తనను కలిసినట్టు సదరుఎంపీ తెలిపారు. తన కుమారుడు కొత్త పార్లమెంటు భవనాన్ని సందర్శించాలనుకుంటున్నాడని ఆయన కోరినట్టు చెప్పారు. ఈ నేపథ్యంలో నిందితుడు సాగర్ శర్మ సందర్శకుల పాస్ కోసం తన పీఏ, కార్యాలయంతో నిరంతరం సంప్రదింపులు జరిపాడని, ఇంతకు మించి తన వద్ద ఎలాంటి సమాచారం లేదని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు ఆయన వివరించినట్టు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.
కాగా, బీజేపీ ఎంపీ ప్రతాప్ సింహా ద్వారా విజిటర్స్ పాసులు పొందిన సాగర్ శర్మ, మనోరంజన్ బుధవారం విజిటర్స్ గ్యాలరీ నుంచి లోక్‌సభలోకి దూకారు. పసుపు రంగు పొగను వదిలి సభను భయ భ్రాంతులకు గురిచేశారు. అప్రమత్తమైన ఎంపీలు వారిద్దరిని పట్టుకుని భద్రతా సిబ్బందికి అప్పగించారు. మరోవైపు పార్లమెంట్ బయట కూడా పసుపు రంగు పొగ వెదజల్లి నిరసన తెలిపిన నీలమ్, అమోల్ షిండేను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరో ఇద్దరు నిందితులను విశాల్ శర్మ, లలిత్ గా గుర్తించారు. వారిలో ఒకరిని అరెస్ట్ చేయగా మరోకరు పరారిలో ఉన్నారు. అతడి కోసం వెతుకుతున్నారు. అయితే నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, మణిపూర్ హింస గురించి ఎంపీల దృష్టిని ఆకట్టుకునేందుకే స్మోక్ అటాక్‌కు పాల్పడినట్టు పోలీసులకు వారు తెలిపినట్టు సమాచారం.



## అసెంబ్లీ స్పీకర్‌గా

**మొదటిపేజీ తరువాయి**
2009లో మరోసారి ఎమ్మెల్యేగా విజయం తన ఖాతాలో వేసుకొని 2012లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి కేబినెట్‌లో మంత్రిగా పనిచేశారు. 2014, 2018 ఎన్నికల్లో వరుసగా ఓటములు చవిచూడాల్సి వచ్చింది. 2022లో టీపీసీసీ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడిగా గడ్డం ప్రసాద్?ను నియమించారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వికారాబాద్ నుంచి పోటీలో నిల్చొని మరోసారి గెలుపొందారు.

## రాష్ట్ర ఆర్థిక వ్యవహారాల్లో

**మొదటిపేజీ తరువాయి**
వార్షిక బడ్జెట్‌లో ఇచ్చిన హామీని నెరవేర్చలేకపోయిందని అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 293 ప్రకారం రాష్ట్ర ఆర్థిక స్వయం ప్రతిపత్తికి అనుగుణంగా రాష్ట్రానికి చెందిన కన్సాలిడేటెడ్ ఫండ్ భద్రత లేదా హామీపై రుణం తీసుకోవడానికి రాష్ట్రానికి ప్రదానం చేసిన కార్యనిర్వాహక అధికారాన్ని కేరళ ప్రభుత్వం ప్రస్తావించింది. "రాజ్యాంగంలోని ఆర్టికల్ 293 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసే రాజ్యాంగ హక్కు, అధికారం కేంద్రానికి లేదు. ఇది రాష్ట్రం ప్రత్యేక ఆర్థిక డొమైన్‌లను అతిక్రమించడంతో సమాఖ్య నిర్మాణాన్ని దెబ్బతీసే అవకాశం ఉంది" అని కేరళ పేర్కొంది. కాగా, ఈ కేసు వచ్చే ఏడాది జనవరిలో విచారణకు రావచ్చు. ఎందుకంటే సుప్రీంకోర్టు శీతాకాల సెలవులు డిసెంబర్ 16 (శనివారం) నుండి ప్రారంభమవుతాయి. వచ్చే ఏడాది జనవరి 02 (మంగళవారం)న తిరిగి సుప్రీంకోర్టు పునఃప్రారంభం కానుంది.కేరళ ప్రభుత్వం సుప్రీంకోర్టు నుండి తక్షణ జోక్యాన్ని కోరింది. కేరళ రాష్ట్రం ఆర్థికంగా నష్టపోతుందని, ఇది కేరళ వంటి చిన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టం కలిగిస్తుందని పేర్కొంది. "నష్టాన్ని నివారించకపోతే, కేరళ రాష్ట్రం, దాని కొద్దిపాటి వనరులతో, దశాబ్దాల పాటు దీని నుండి కోలుకోలేము" అని ప్రభుత్వం పేర్కొంది. అలాగే, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక జోక్యాన్ని నిరసిస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించిన రెండో రాష్ట్రం కేరళ. గతంలో, పంజాబ్ ప్రభుత్వం ఆహార ధాన్యాల సేకరణ సమయంలో కేంద్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర ప్రభుత్వం విధించిన రూ.4,000 కోట్లకు పైగా చట్టబద్ధమైన రుసుములను రీయింబర్స్‌మెంట్ చేయకపోవడంపై కేంద్ర ప్రభుత్వంపై దావా వేసింది.

## ఎంసీహెచ్‌ఆర్డీఐలో సీఎం క్యాంపు కార్యాలయం

**-చిట్‌చాట్‌లోక్లారిటీ ఇచ్చిన రేవంత్ రెడ్డి**

**టీ మీడియా, డిసెంబర్ 14, హైదరాబాద్:**
తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి రేవంత్ రెడ్డి వరుస సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఆర్థిక పరమైన అంశాలతోపాటు.. అభివృద్ధి తదితర విషయాలపై, కాంగ్రెస్ ఎన్నికల్లో ప్రకటించిన హామీలపై సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో సమావేశమవుతున్నారు. ఈ తరుణంలో అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన తొలి రోజు సీఎం రేవంత్ రెడ్డి.. మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ సమావేశాల గురించి మాట్లాడారు. పాత అసెంబ్లీ బిల్డింగ్‌లో కౌన్సిల్ సమావేశాలు.. ఇప్పుడు ఉన్న అసెంబ్లీలో శాసనసభ జరుగుతుందని రేవంత్ రెడ్డి ప్రకటించారు. పార్లమెంట్ తరహాలో అసెంబ్లీ ఉండబోతోందని రేవంత్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా తన క్యాంపు కార్యాలయం గురించి కూడా రేవంత్ రెడ్డి మాట్లాడారు. అందరూ అనుకున్నట్లుగానే.. ఎంసీహెచ్‌ఆర్డీఐలో ఉన్న ఖాళీ స్థలంలో తన క్యాంపు ఆఫీస్ కార్యాలయం ఉంటుందని తెలిపారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు కేటాయించిన జ్యోతిబాపూలే ప్రజా భవన్‌లో ఇంకో బిల్డింగ్ ఉందని.. అది మరో మంత్రికి కేటాయిస్తారని తెలిపారు.రాయదుర్గం %--% శంషాబాద్ విమానాశ్రయం వరకు మెట్రో పనుల విస్తరణ, అలైన్ మెంట్ తదితర విషయాలపై సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి.. టెండర్లను నిలిపివేయాలని, ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో హైదరాబాద్ మెట్రో విస్తరణ పనులపై కూడా సీఎం రేవంత్ రెడ్డి



మాట్లాడారు. రాయదుర్గం నుంచి ఏయిర్పోర్ట్ వరకు మెట్రో ఉపయోగకరంగా ఉండదని.. మరోరూట్‌లో మెట్రో ప్లాన్ చేస్తామంటూ వివరించారు.బుధవారం హైదరాబాద్ మెట్రో పనులపై సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి.. ఇందుకు బదులుగా రెండు ప్రత్యామ్నాయాలను సూచించారు. చాంద్రాయణగుట్ట, మైలార్‌దేవ్‌పల్లి, జల్‌పల్లి, విమానాశ్రయం రూట్‌తో పాటూ చాంద్రాయణగుట్ట, బార్కాస్, పహాడీషరీఫ్, శ్రీశైలం మార్గాన్ని అధ్యయనం చేయాలని సీఎం అధికారులకు సూచించారు. ఇందులో ఏది ఖర్చు తక్కువైతే దానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.



## కరాచీ బేకరీలో పేలిన సిలిండర్

**- ఆరుగురి పరిస్థితి విషమం**

**టీ మీడియా, డిసెంబర్ 14, హైదరాబాద్:**
హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో ఉన్న కరాచీ బేకరీలో భారీ ప్రమాదం జరిగింది. బేకరీ కిచెన్‌లో గ్యాస్ సిలిండర్ పేలింది. దీంతో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉన్నది. గాయపడినవారిని బేకరీ యాజమాన్యం దవాఖానకు తరలించింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. పేలుడు ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాద ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. 15 మంది కార్మికులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని వైద్య, ఆరోగ్య శాఖ ముఖ్యకార్యదర్శిని ఆదేశించారు. గాయపడినవారిలో ఎక్కువ మంది ఉత్తరప్రదేశ్‌కు చెందిన వారే ఉన్నారని ముఖ్యమంత్రికి అధికారులు తెలియజేశారు.

## మందిరాలను కూల్చడం దురదృష్టకరం

**- జవహర్ నగర్ మేయర్ మేకల కావ్య**

**టీ మీడియా, డిసెంబర్ 14, జవహర్ నగర్ :**
ప్రార్ధన మందిరాలను కూల్చవేయడం దురదృష్టకరం అని మేయర్ మేకల కావ్య అన్నారు. జవహర్ నగర్ కార్పొరేషన్ లో గత రెండు సంవత్సరాల క్రితం నిర్మించిన చర్చిని రెవెన్యూ సిబ్బంది అక్రమ నిర్మాణం పేరుతో ఆకారణంగా కూల్చివేసిన చర్చిని బీఆర్ఎస్ కార్పొరేటర్లతో కలిసి మేయర్ కావ్య పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ కావ్య మాట్లాడుతూ.. పేదోడో బతికే పరిస్థితి లేదని, జవహర్ నగర్ ఆక్రమ నిర్మాణాల పేరుతో అడ్డగోలుగా కూల్చివేతలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, దీనిపై పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని అన్నారు. క్రిష్టియన్లకు బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలను ఆదు కుందని ఇలాంటి దుర్మార్గపు చర్యలు పూనుకోవడం సిగ్గుచేటని పేర్కొన్నారు. ప్రార్ధన మందిరం చర్చి కూల్చడం ఎంతో కలిచివేసిందని, క్రిష్టియన్ల ను ఆదుకుని చర్చి నిర్మాణానికి సహాయం చేస్తానని తెలిపింది. చర్చి నిర్మాణం కూల్చివేయడంతో క్రైస్తవులందరిపై దాడి జరిగినంత పని అయిందని క్రిష్టియన్ సోదరులు భావించారు. ప్రభుత్వం దుర్మార్గపు చర్యలు మానుకోవాలని లేకుంటే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో



కార్పొరేటర్ సంగీతారాజశేఖర్, సీనియర్ నాయకుడు సతీష్ గౌడ్, క్రిష్టియన్ సోదరులు పాల్గొన్నారు.

### అంగన్వాడీ కార్యకర్తలకు మద్దతు తెలిపిన తెదేపా నాయకులు

**టీ మీడియా, డిసెంబర్ 14, మహానంది:**
అంగన్వాడీ కార్యకర్తల న్యాయమైన కోరికలను ప్రభుత్వం వెంటనే తీర్చాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఉల్లి మధు అన్నారు. గురువారం మహానందిలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద మూడవరోజు సమ్మె చేస్తున్న అంగన్వాడి కార్యకర్తల శిబిరానికి చేరుకొని టిడిపి నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలకు కనీస వేతనాన్ని రూ. 26 రూపాయలు ఇవ్వాలని, నిలిచిపోయిన బిల్లులను వెంటనే మంజూరు చేయాలని, టి ఏ లు, డి ఏ లు ఇవ్వాలని,అంగన్వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఫాతిమా మేరీ రాణి, చండీ దేవి, సావిత్రి, చంద్రలీల, గౌరీ, లక్ష్మీప్రసన్న, ప్రముఖ న్యాయవాది కంచర్ల సత్యనారాయణ చౌదరి, నరాల చంద్రమౌళీశ్వర రెడ్డి, శివ, మహానంది దేవస్థానం మాజీ చైర్మన్ పాణ్యం ప్రసాద్ రావు, గాజులపల్లె మహేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

